05ATP15_05ATP15.qxd 15-04-2026 PM 10:43 Page 1



## ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థులు

**యల్లనూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థినిలు ప్రతిభ కనబరిచారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 20 మంది విద్యార్థినిలు హాజరు కాగా 17 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో సి.శివకుమారి 889/1000, ఏ.రేఖ 778/1000, జె.శ్రీలేఖ 750/1000 మార్కులతో సత్తా చాటారు. మొదటి సంవత్సరంలో 23 మంది విద్యార్థులు హాజరుకాగా 21 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో డి.జ్యోష్ణ 446/500, కె.సాయిస్రవంతి 433/500, పి.శ్రీలత 413/500 మార్కులతో ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ జె.శ్రీలక్ష్మీ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థినిలను ప్రిన్సిపాల్‌తో పాటు సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## ఇంటర్‌లో సత్తా చాటిన మోడల్ కాలేజి విద్యార్థి

**పుట్లూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



ఇంటర్ ఫలితాల్లో పుట్లూరు మోడల్ కళాశాల విద్యార్థి ఎం.జనార్ధన్ 1000/980 మార్కులతో సత్తా చాటి టాపర్‌గా నిలిచాడు. మంచి ఫలితాలు సాధించడానికి కారణమైన ఉపాధ్యా యులకు ప్రిన్సిపాల్ ఓబుల్‌రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ టాపర్‌గా నిలిచిన ఎం.జనార్ధన్‌కు 5 వేల రూపాయలు నగదు బహుమతి అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

◄ జనార్ధన్‌కు బహుమతి అందచేస్తున్న దృశ్యం

## పేలుడు ఘటనలో గాయపడిన వారిని పరామర్శించిన వామపక్ష నాయకులు



బాధితులను పరామర్శిస్తున్న సిఐటియు నాయకులు

**కదిరి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్లపల్లిలో జెలిటిక్స్ పేలిన ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు గాయపడిన క్షతగాత్రులను స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం వామపక్ష పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేలుడు ఘటనలో నలుగురు మృతి చెంది దాదాపు 21 మందికిపైగా బాధితులు చికిత్సలు పొందుతున్నారని వీరికి మృతి చెందిన, గాయపడిన వారందరూ రోజువారి కూలీలే అన్నారు. ప్రభుత్వం స్పందించి మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో చెల్లించి గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించి ఆర్థిక సాయాన్ని అందజేయాలన్నారు. ఘటనపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎల్.నరసింహులు, కదిరప్ప, పవన్, జగన్, మోహన్, బాబ్‌జాన్‌లు పాల్గొన్నారు.

## అవగాహనతోనే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చు

- అగ్నిమాపక శాఖ అధికారి సుబహాన్



అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

**కదిరి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉన్నప్పుడే నష్ట తీవ్రత నివారించ వచ్చని కదిరి అగ్నిమాపక శాఖ అధికారి కె.మాబు సుబహాన్ పేర్కొన్నారు. బుధవారం అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు స్థానిక ఆర్టిసి బస్టాండ్, రైల్వేస్టేషన్‌లో అగ్ని ప్రమాదాలపై కరపత్రాలను పంచి ప్రజలకు అవగాహన కల్పించారు. బస్సుల్లో జరిగే ప్రమాదాలు, ఇళ్లల్లో జరిగే వివిధ రకాల అగ్ని ప్రమాదాలపై, ఫైర్ సర్వీస్ ప్రాముఖ్యతను వివరించారు. కదిరి డివిజన్ పరిధిలో ఎక్కడైనా ప్రమాదం సంభవిస్తే అగ్ని మాపక శాఖ కార్యాలయం ఫోన్ నెంబర్ 08494224266, 7337395556 లేదా టోల్‌ఫ్రీ నెంబర్ 101కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## జెలిటిక్స్ ప్రమాదంలో నలుగురు మరణించడం బాధాకరం

- సిపిఐ జిల్లా కార్యదర్శి వేమా యాదవ్

**కదిరి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్లపల్లిలో జెలిటిక్స్ పేలి నలుగురు మృతి చెంది, 21 మంది గాయపడటం అత్యంత విషాధకర ఘటన అని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్ పేర్కొన్నారు. పెద్ద పెద్ద రాళ్లు పేల్చేందుకు ఉపయోగించే జెలిటిక్స్ పేలి నలుగురు మృతి చెందడంతోపాటు 21 మంది గాయపడటం, 3 నివాస గృహాలు పూర్తిగా ధ్వంసం కావడం తీవ్ర నష్టం వాటిల్లిందని, ఈ విషయంపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, మృతుల కుటుంబాలకు 50 లక్షల ఎక్స్‌గ్రేషియో, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి 10 లక్షలు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.

## 23న బియ్యం బేడల బహిరంగ వేలం

**పెద్దపప్పూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో ఈ నెల 23వతేదీ గురువారం ఉదయం 10 గంటలకు దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో బహిరంగవేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ సుబ్రమణ్యం, ఆలయ కమిటీ చైర్మన్ శివశంకర్‌రెడ్డిలు తెలిపారు. ఇందులో భాగంగా భక్తులు స్వామివారికి సమర్పించిన బియ్యం బేడల విక్రయంకు సంబంధించి ఈ బహిరంగవేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొనే వారు 10 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని వారు తెలియచేశారు.



అశ్వత్థనారాయణస్వామి

## మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5లక్షల పరిహారం

- జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎమ్మెల్యే కందికుంట



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్లపల్లిలో పేలుల్లలోమృతి చెందిన నలుగురికి కుటుంబాలకి ఒక్కొక్కరికి 5 లక్షల పరిహారం ప్రభుత్వం తరఫున అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. బుధవారం కదిరి తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ..కుమ్మరవాండ్లపల్లిలో జరిగిన సంఘటనపై విచారణ చేసి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రమాదంలో నలుగురు మృతి చెందగా, మరొకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో అనంతపురం జిల్లా కేంద్రానికి తరలించామని, మరో 17 మంది గాయపడ్డారన్నారు. ఇల్లు దెబ్బతిన్న వారికి ప్రభుత్వం తరఫున పక్క గృహాలు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. ప్రమాదంలో గాయపడి అనంతపురంలో చికిత్స పొందుతున్న బాధితునికి లక్ష రూపాయలు, గాయపడిన వారికి ఒక్కొక్కరికి 50,000 తన సొంతంగా ఇస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

## సాయిచైతన్య స్కూల్ కబడ్డీ మహిళల జట్టుకు జాతీయ స్థాయిలో కాంస్యం

-తెలంగాణలో జరిగిన నేషనల్ ఓపెన్ ఉమెన్స్ కబడ్డీ టోర్నమెంట్‌లో 3వ స్థానం

-విజేతలను అభినందించిన పాఠశాల యాజమాన్యం



విజేతలను అభినందిస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

తెలంగాణలో నిర్వహించిన నేషనల్ ఉమెన్స్ కబడ్డీ టోర్నమెంట్‌లో తాడిపత్రికి చెందిన సాయిచైతన్య స్కూల్ అకాడమీ మహిళల కబడ్డీ జట్టు మూడవ స్థానంలో నిలిచి ప్రతిభ కనబరిచింది. సాయిచైతన్య స్కూల్ 7వ తరగతి చిన్నారి అయిషాను ప్రత్యేకంగా అయిజ గ్రామ ప్రజలు అభినందించారు. జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో తాడిపత్రి పట్టణానికి గర్వకారణంగా నిలిచిన విద్యార్థినులను పాఠశాల యాజమాన్యం, కోచ్ లక్ష్మీనరసింహ, ఉపాధ్యాయులు అభినందించారు.

## అచ్చుతాపురంలో తాగునీటి సమస్య



ఎంపిడిఒకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**యల్లనూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

యల్లనూరు మండలంలోని అచ్చుతాపురం గ్రామంలో తాగునీటి సమస్య నెలకొందని బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కరుణసాగర్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందచేశారు. గత 3 నెలల నుంచి ఎగువ ఉన్న వారికి తాగునీరు రాలేదని గ్రామస్తులు వాపోయారు. కావున సమస్య పరిష్కరించి తాగునీటి సరఫరా ఏర్పాటు చేయాలని వారు కోరారు.

## ఇంటర్ ఫలితాలలో "బ్లూమూన్" విద్యార్థుల ప్రభంజనం

- ఎంపీసీ, బైపిసి, సిఇసి గ్రూపులలో సత్తా చాటిన విద్యార్థులు
- మరోసారి కదిరి పట్టణంలో ప్రభంజనం సృష్టించిన విద్యార్థులు
- అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన విద్యా సంస్థల అధినేత ఏం.శివశంకర్

**కదిరి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**




మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో కదిరి మున్సిపాలిటీ పరిధిలోని కుటగుళ్ల బ్లూ మూన్ ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ బైపీసీ, సిఈసి ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో విద్యార్థులు సత్తా చాటారు. మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ముస్కాన్ 461/470, చరణ్ 458/470 గాయత్రి 457/470 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో సాయి సుష్మ 441/455 నికిత 433/455 మార్కులు సాధించి సత్తా చాటారు. సీఈసీ విభాగంలో నీహ నిశాత్ 469/500, అంజుమ్ పిరుదోష్ 453/500 మార్కులు సాధించి కదిరి పట్టణంలో మొదటి ద్వితీయ స్థానంలో నిలిచారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో భువనేష్ 984/1000, సాయి లహరి 979/1000 బైపీసీ విభాగంలో అఖిల 981/1000, సాహిద్ 963/1000 సి ఈ సి విభాగంలో తేజ వర్ధన్ 954/1000 రోషిణి 875/1000 మార్కులు సాధించి తిరుగులేని విజయంతో ముందుకు దూసుకువెళ్లారు. ప్రతి ఏటా ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులతో పాటు కదిరి పట్టణంలో తిరుగులేని విజయాలతో విద్యార్థులు సత్తా చాటుతున్నారు. అంతేకాకుండా ప్రథమ, ద్వితీయ సంవత్సరాల అన్ని గ్రూపులలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి మెరుగైన ఫలితాలు సాధించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల బ్లూ మూన్ విద్యాసంస్థల అధినేత ఎం శివశంకర్ గారు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషిచేసిన ప్రిన్సిపాల్ మనోహర్ రెడ్డి, అధ్యాపకులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత ఎం శివశంకర్ గారు మాట్లాడుతూ ఎంపీసీ బైపిసి, సిఈసి ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విభాగంలో తమ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు క్రమశిక్షణ తో కూడిన విద్యను అందించడం వల్లనే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారన్నారు. కళాశాలలో మొదటి నుంచే ఎంసెట్, ఐఐటి, నీట్ జేఈఈ మెయిన్స్ అండ్ అడ్వాన్స్ తదితర వాటిపై పూర్తిస్థాయిలో శిక్షణ తరగతులను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో విద్యాసంస్థల ఎం. శివశంకర్ గారితో పాటు కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్ రెడ్డి, అధ్యాపకులు ఉన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటిన ఆమడగూరు కళాశాల విద్యార్థులు



కె.యమున | కె.గణేష్‌నాయక్ | సైపుల్లా

**అమడగూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అమడగూరు ప్రభుత్వ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 82 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పరీక్షలకు 96 మంది హాజరు కాగా 79 మంది పాసయ్యారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో 56 మందికి గాను 24 మంది పాసయ్యారు. ఆమడగూరు గ్రామానికి చెందిన జె.ఉత్తన్న, రాణి దంపతుల కుమార్తె జె.యమున బైపిసిలో 935/1000 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. తుమ్మల గ్రామానికి చెందిన కూరగాయలు వ్యాపారి మహబూబ్ బాషా, మహబూబ్‌జాన్ కుమారుడు ఎస్ఎండి సైపుల్ల ఎంపిసిలో 909/1000 మార్కులతో ద్వితీయ స్థానం సాధించాడు. రాముసాయక్, కవితమ్మ కుమారుడు కె.గణేష్‌నాయక్ హెచ్ఇసిలో 904/1000 మార్కులు సాధించి తృతీయ స్థానం సాధించాడు.. ప్రథమ సంవత్సరంకు చెందిన ఎం.సుదర్శన్ ఎంపిసిలో 361/470, జి.అస్లాం సిఇసిలో 355/500 మార్కులు సాధించారు. అధ్యాపకులు విద్యార్థులపై చూపిన చొరవ, సమిష్టి సహకారంతో ఉత్తమ ఫలితాలు సాధించం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనరసింహులు తెలిపారు. అధ్యాపకులు చూపిన శ్రద్ధ, తల్లితండ్రులు తమపై చూపించిన చొరవ, ప్రిన్సిపాల్ ఇచ్చిన ప్రేరణతో ఈ ఫలితాలు సాధించామని విద్యార్థులు తెలిపారు.

## ఇంటర్‌ల్లో ప్రతిభ చూపిన గానవి

**అమడగూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



గానవి

ఇంటర్ ఫలితాల్లో ఆమడగూరు మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణ, నిర్మల దంపతుల రైతు బిడ్డ గానవి తన ప్రతిభ చూపింది. అనంతపురంలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో గానవి 971/1000 మార్కులు సాధించింది. సత్తా చాటిన విద్యార్థిని గానవిని ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

## కేజీబీవీ పాఠశాల విద్యార్థినీలు ప్రతిభ



విద్యార్థినిలకు మిఠాయిలు తినిపిస్తున్న ప్రిన్సిపాల్ శిరీష

**నల్లచెరువు ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

నల్లచెరువు మండలంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థినీలు ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 97 శాతం. రెండవ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష తెలిపారు. మొదటి స్థానంలో నవిత 442. రెండవ స్థానం.కే మృత వర్షిని. మూడవ స్థానం లో లోకేశ్వరి428. ప్రతిభ చాటారని విద్యార్థినీలకు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితోపాటు పలువురు అభినందనలు తెలియజేశారు.

మొదటి సంవత్సరం ఇంటర్ ఫలితాలు

## 463 ఉత్తీర్ణత సాధించిన షేక్ సాదిక

**నల్లచెరువు ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని షేక్ సుభాన్ షేక్ శమియా దంపతుల కుమార్తె తిరుపతి నారాయణ విద్యాసంస్థల్లో చదువుతూ చదువుతున్న షేక్ సాధిక మొదటి సంవత్సరం ఇంటర్ ఫలితాలు విడుదల కావడంతో 463 మార్కులు ఉత్తీర్ణత సాధించి న ది స్కూలు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు మిఠాయిలు తినిపించి సంతోషాలు వ్యక్తం చేశారు.

◄ సాధిక కు మిఠాయిలు తినిపిస్తున్న తల్లిదండ్రులు

## గుండెపోటుతో టిడిపి నాయకుడు మృతి

**తనకల్లు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న బాగేపల్లి చలపతి

భీమిని శీనప్ప (ఫైల్‌ఫోటో)

తనకల్లు మండల పరిధిలోని దేవాలం తండాకు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు భీమిని శీనప్ప గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. శీనప్పకు గుండెపోటు రావ డంతో మెరుగైన వైద్యం కోసం బెంగ ళూరు ఆసుపత్రికి తర లించగా చికిత్స పొం దుతూ మృతి చెం దారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు వున్నారు. శీనప్ప మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ బాగేపల్లి చలపతి తరలివచ్చి శీనప్ప భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. టిడిపిలో మంచి నాయకునిగా వున్న శీనప్ప మృతి చెందడం బాధాకరమన్నారు. అనంతరం ఆయన కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. అంతేకాకుండా మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

## భారతరాజ్యాంగ నిర్మాతకు ఘననివాళి



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**యాడికి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద కర్‌కు ఎంఆర్‌పిఎస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్క రించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎంఆర్‌పిఎస్ రాయలసీమ జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మహేష్, ఆల్ ఇండియా ఎస్‌టి వెల్ఫేర్ అసోసియేషన్ తాడిపత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కే.చిన్నబాబు, యాడికి మండల ఇన్‌చార్జ్ సి.చిన్న కుళ్లాయప్ప, శివ, అమీర్, శివ, రాధాకృష్ణ, అనిల్, రహీం, అషు ఓబన్న, సాయి, పండు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని ఎంపీడీఓ, స్పెషల్ ఆఫీసర్ దివాకర్,కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయితీ అభివృద్ధి అధికారి యు. హిదయతుల్లా పేర్కొన్నారు. బుధవారం అనంత రూరల్ మండల పరిధిలోని కక్కల పల్లి గ్రామ పంచాయితీ సచివాలయం లో ఎంపీడీఓ, స్పెషల్ ఆఫీసర్ దివాకర్ అధ్యక్షతన కక్కల పల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ అభివృద్ధి అధికారి యు. హిదయ తుల్లా,సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం గ్రామసభ నిర్వహించి గ్రామంలో ఏమేమి అభివృద్ధి కార్యక్రమాలు చేశామనే విషయాలను ఆయన గ్రామ ప్రజలకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో నిర్మించ దంతోనే ఇప్పుడు మనం రాజ్యాంగ హక్కులను పొందుతున్నామన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజునదేశవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించడంజరుగుతుందని అందులో భాగంగానే ఇక్కడ గ్రామసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. నేటి సమాజంలోని యువత మహనీయుల ఆశయాలను ఆసరగా తీసుకుని వారి అడుగు జాడలలో నడవలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు,గ్రామప్రజలు,పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రంలో పోషణ పక్వాడ నిర్వహణ

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్ మండల పరిధిలోని నరస నాయనికుంట సచివాలయం కొడిమి లో ఉన్న అంగన్ వాడి కేంద్రంలో సీడీపీఓ ఉమా శంకరమ్మ ఆధ్వర్యంలో ఆదేశాల మేరకు సూపర్వైజర్ నాగరత్నమ్మ ఆధ్వర్యంలో పోషణ పక్వాడా అను కార్య క్రమము నిర్వహించడ మైనది. ఈ కార్యక్రమంలో భాగంగా నాగరత్న పౌష్టికా హారం యొక్క ప్రాముఖ్యత మరియు గర్భవతులకు గర్భం నిలిచిన ప్పటి నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు బాల్య వివాహాలు గురించి మరియు ఎండల వలన కలిగే నష్టాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో తల్లులు, కార్యకర్తలు వసంత, విక్టోరియా, పుష్పలత, సుశీల పాల్గొన్నారు.

## పదిలో సత్తా చాటిన శ్రీ విజ్ఞాన్ సీబిఎస్ఈ విద్యార్థులు

- హర్షం వ్యక్తం చేసిన కరస్పాండెంట్ మస్తాన్

**ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



వెంకట శ్రీనిధి | కిరణ్ కుమార్

స్థానిక శ్రీ విజ్ఞాన్ సీబిఎస్ఈ పాఠశాల విద్యార్థులు పదో తరగతి సీబిఎస్ఈ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి సత్తాచాటారు. సీబిఎస్ఈ బోర్డు బుధవారం పదో తరగతి పరీక్షా ఫలితాలు విడుదల చేశారు. ఈ ఫలితాల్లో శ్రీ విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల కరస్పాండెంట్ కే మస్తాన్ హర్షం వ్యక్తం చేశారు. వెంకటశ్రీనిధి 500 మార్కులకు గాను 450 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. కిరణ్ కుమార్ 432, చరణ్ తేజ 428, మెహతాజ్ 427, ఇందు శ్రీ 424, గౌతమ్ 417, మేఘన 416, చందనసాయి 414, అరుణ్ కుమార్ 409, చరిత 400 మార్కులు సాధించారు. సిబిఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం పాఠశాల గౌరవాన్ని ఇనుమడింప చేశారని, ఇంతటి ఘన విజయానికి శాయశక్తులా కష్టపడ్డ ప్రిన్సిపాల్ థామస్ ఫిలిప్, వైస్ ప్రిన్సిపాల్ ఫరీయాజ్ బేగం, ఉపాధ్యాయ బృందానికి, మాపై విశ్వాసంతో మా పాఠశాలలో చేర్చిన తల్లిదండ్రులకు కరస్పాండెంట్ మస్తాన్ కృతజ్ఞతలు తెలియచేశారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీ విజ్ఞాన్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ మస్తాన్

**ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో మండల కేంద్రంలోని శ్రీ విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. బుధవారం ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో శ్రీ విజ్ఞాన్ కళాశాల విద్యార్థి షేక్ మున్వర్ జాస్ 1 ఎంపిసిలో 460/470, మహిత శ్రీ 459 అదే విధంగా 1 బైపిసిలో మహిమన్విత 422/455, రెండవ సంవత్సరం ఎంపిసిలో చరణ్ తేజ 954/1000 మార్కులతో మండల టాపర్‌గా మొదటి స్థానంలో నిలచినట్లు కళాశాల కరస్పాండెంట్ మస్తాన్ తెలియచేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా కరస్పాండెంట్ మస్తాన్, ప్రిన్సిపాల్ లవీణ, చంద్రమోహన్ తదితర అధ్యాపక బృందం అభినందించారు.

## నేటి నుండి అవగాహన కార్యక్రమాలు

**నల్లచెరువు ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



అధికారులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భారత గణాంక 2027 మొదటి దశలో భాగంగా హౌస్ లిస్టింగ్. హౌసింగ్ సెన్సెక్స్. కార్యక్రమానికై మండలంలో 15 రోజులు పాటు ప్రజలు తమ గృహ మరియు కుటుంబ వివరాలను స్వయంగా పోర్టల్ ద్వారా నమోదు చేసుకునేలా ప్రోత్సహించడం. జన గణ ప్రక్రియను వేగవంతం చేయడం కొరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నమని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సెల్ఫ్ ఇన్ఫ్మేషన్ పూర్తి చేసేందుకు కృషి చేయాలని. తహసిల్దార్ రవి నాయక్ తెలిపారు.

06ATP27_06ATP27.qxd 15-04-2026 PM 10:44 Page 1



# ఇంటర్ లో వందశాతం ఉత్తీర్ణత సాధించిన కేజీబీవీ విద్యార్థినులు

అమరాపురం ఏప్రిల్ 15 ప్రభాతవార్త



కేజీబీవీ పాఠశాల విద్యార్థుల దృశ్యం

మండల కేంద్రంలోని ప్రభుత్వ కేజీబీవీ కళాశాల సిఇసి గ్రూప్ విద్యార్థినులు మొదటి ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ అనిత,జానకి లు తెలిపారు. మొదటి సంవత్సరం ఇంటర్ లో 28 మందికి 28 మంది ఉత్తీర్ణత సాధించినట్లు, హెచ్ రంజిత 500 మార్కులకు గాను 486 మార్కులు, వి అశ్విని 500 మార్కులకు గాను 475 మార్కులు సాధించినట్లు వారు పేర్కొన్నారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ నందు ఈ మోనిక 1000 మార్కులకు గాను 959 మార్కులు, టి చిన్మయ 1000 మార్కులకు గాను 949 మార్కులు సాధించి ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేజీబీవీ కళాశాల అధ్యాపక బృందం వందశాతం సాధించిన విద్యార్థినులను అభినందించారు. మంచి ఫలితాలు సాధించడానికి కష్టపడిన అధ్యాపక బృందాన్ని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనిత అభినందించారు.

# కేజీబీవీలో నిరాశ జనకంగా ఇంటర్ ఫలితాలు

ఇంటర్ ఫస్టియర్ 43 సెకండ్ ఇయర్ 34 ఉత్తీర్ణత

కనగానపల్లి ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కేజీబీవీ ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఇంటర్ ఫస్ట్ ఇయర్ మొత్తం 21 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా తొమ్మిది మంది పాస్ 43 ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ సెకండియర్ మొత్తం 30 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా పదిమంది పాస్ 34 ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో విద్యార్థిని కే. స్వాతి 466 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విద్యార్థిని కే. మోనిక 872 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. కేజీబీవీ ఇంటర్ ఫలితాలు నిరాశ జనకంగా ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. గతంలో కూడా ఇంతకంటే అద్వాన్నంగా ఫలితాలు వచ్చాయని ఈసారి స్వల్ప ఉత్తీర్ణత శాతం పెరిగిందని ఏదేమైనా కేజీబీవీలో ఎక్కువ శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించే విధంగా ఉన్నత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# గర్భవతులు సెల్ఫోన్ వాడకం తగ్గించుకోవాలి



పోషణ పక్వాడ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఓ సరస్వతి

బత్తలపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

ప్రస్తుత కాలంలో సెల్ఫోన్ వాడకం ఎక్కువగా ఉందని, గర్భవ తులు సెల్ఫోన్ వాడడం వలన పుట్టే బిడ్డ గ్రోత్ తక్కువగా ఉంటుం దని దీన్ని దృష్టిలో పెట్టుకొని సెల్ఫోన్ వాడకం తగ్గించుకో వాలని సిడిపిఓ సరస్వతి అన్నారు. మండలంలోని అప్పరాచెరువు , డి.చెర్లోపల్లి గ్రామాలలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని 7వరోజు నిర్వహిం చారు. ముఖ్య అతిథులుగా సిడిపిఓ సరస్వతి, సూపర్వైజర్లు చంద్రమ్మ దేవమ్మని లు హాజరయ్యారు. సిడిపిఓ మాట్లాడుతూ జంక్ ఫుడ్ గురించి, 6వనెల గర్భవతి నుండి రెండు సంవత్సరాల పిల్లల వరకు మొబైల్స్ వాడకూడదని, వాడటం వలన గర్భస్త శిశువుకు గ్రోత్అనేదివుండదని, మెదడుడెవలప్మెంట్ వుండదని తెలియచేశా రు. సూపర్ వైజర్స్ చంద్రమ్మ, దేవయాని మ్దాట్లాడుతూ అధికంగా ఉప్పు, చక్కెరఎక్కువగా వాడకూడదని, అదేవిధంగాపిల్లలకు చిరుతిండ్లు తినిపించ వద్దని తెలియజేశారు. ఏఎన్ఎం శ్రీలత, ఎం.ఎల్.హెచ్.పి శ్రావణిమాట్లా డుతూ గర్భవతులు, పిల్లలు సమతుల ఆహారం తీసుకోవాలని, ఎండ తీవ్రతలకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ వాడితే మంచిదన్నారు. అవి అంగన్వాడి కేంద్రంలో లభిస్తాయన్నారు. డి.చెర్లోపల్లిలో సమతుల ఆహారంపై పురుష లకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో బాలామృతంతో దోశె, బచ్చలి ఆకుకూరతో బజ్జీలనుపురుషులు చేయడంవిశేషం. ఈకార్యక్రమంలో అప్పాచె రువు, గుమ్మళ్ళకుంట,చిన్నరాయపట్నం,డి.చెర్లోపల్లి అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు,ఆశాలు,గర్భవతులు, తల్లులు, గ్రామ ప్రజలు హాజరు అయినారు.

# మండల వ్యవసాయ అధికారినిగా శాంతి

వజ్రకరూరు ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మండల వ్యవసాయ అధికారులుగా శాంతి బుధవారం బాధ్యతలు చేపట్టారు. కడప మట్టి పరీక్ష (నేల పరిరక్షణ) కేంద్రంలో పనిచేస్తూ బదిలీపై వజ్రకరూరు కు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న మధుకర్ గుత్తికి బదిలీ అయ్యారు. రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వమే అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతి రైతుకు అందేలా కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలి

## తాహశీల్దార్ చంద్రశేఖర్ సూచన



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న తాహశీల్దార్

రొళ్ల ఏప్రిల్ 15(ప్రభాత వార్త):

మండలంలో జనగణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వాహణ,సాంకేతికత వినియోగంపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని స్థానిక తహశీల్దార్ చంద్రశేఖర్ సూచించారు.బుధవారం మండలంలోని జడ్పీ పాఠశాలలో జనగణకు ఎంపికైన సిబ్బందికి జనగణన నియమ నిబంధనలను తెలియజేశారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి యాప్ ద్వారా జనగణన ప్రక్రియ చేపట్టాల అన్నారు. మండలంలోని 10 పంచాయతీల ప్రణాళిక గణాంక అధికారులు చార్జ్ క్లర్క్, అసిస్టెంట్ చార్జ్ క్లర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లు సాంకేతిక సహాయకులుగా తమకు నిర్దేశించిన విధులను సమర్థవంతంగా నిర్వహించేలా శిక్షణ తరగతులు అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్డులు, పట్టణ ప్రాంతాల్లో ప్రతి కాలనీ, అపార్టుమెంట్లు, చిన్నచిన్న వీధి ప్రాంతాల్లో నివసించే ప్రతి ఇంటిని, ఇంట్లోని ప్రతిఒక్కరి గణన విధిగా నిర్వర్తించాలని పేర్కొన్నారు.వందశాతం కచ్చితత్వంతో పూర్తి చేయడమే తమ లక్ష్యంతో జనగణన చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో రామారావు,ఆర్ఐ గిరియప్ప తో పాటు రెవిన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గుండుమల తిప్పేస్వామి ...

సంబరాల్లో తెలుగు తమ్ముళ్లు, మరియు గుండుమల అభిమానులు.



రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గుండుమల తిప్పేస్వామి కి పదవి రావడంతో సంబరాలు చేసుకుంటున్న తెలుగు తమ్ముళ్లు.

మడకశిర టౌన్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త.

మడకశిర పట్టణం అమరాపురం బస్టాండ్, పూలే సర్కిల్ నందు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా రెండవసారి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి అవకాశం కల్పించినందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు గుండుమల తిప్పేస్వామిల అభిమానులు బాణా సంచాలు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టడం జరిగింది, తర్వాత జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది, గుండుమల తిప్పేస్వామి కి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మరొక్కసారి అవకాశం కల్పించినందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి, టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబుకి, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్కి, జిల్లా ఇన్చార్జ్ మంత్రులు అనగాని సత్యప్రసాద్ కిజిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు లకు తెలుగుదేశం పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు.రాష్ట్ర మైనార్టీ డైరెక్టర్ భక్తర్.కన్వీనర్ నాగరాజు. కో క్లస్టర్ గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప, జిల్లా అధికార ప్రతినిధి నాగేంద్ర.సింగల్ విండో అధ్యక్షుడు కన్నా. జయకుమార్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు. పట్టణ ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు.నాయకులు పాల్గొన్నారు.

# హేమంత్ కుమార్ ద్వితీయ బైపిసి 1000కి 959 మార్కులతో ప్రథమ స్థానం

పవన్ కుమార్ ద్వితీయ ఎంపీసీలో 954 మార్కులతో ద్వితీయ స్థానం

పెనుకొండ ఏప్రిల్ 15 ప్రభాతవార్త



ప్రిన్సిపాల్ సుదర్శన్

పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థుల ఉత్తీర్ణత ఫలితాలు బుధవారం విడుదల కావడం జరిగింది. హేమంత్ కుమార్ బైపిసి ద్వితీయ సంవత్సరం 1000 మార్కులకు గాను 959 మార్కుల తో ప్రథమ స్థానంలో నిలువగా, పవన్ కుమార్ ద్వితీయ ఎంపీసీ లో 954 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.జనరల్ విద్యార్థులు ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ 250 మంది హాజరు కాగా 127 మంది ఉత్తీర్ణులై 51 . సాధించారు.ఒకేషనల్ ఫస్ట్ ఇయర్ ,సెకండ్ ఇయర్ 278 మంది విద్యార్థులు హాజరు కాగా 158 మంది ఉత్తీర్ణులై 57 శాతంగా ఉన్నారు. జనరల్ సెకండ్ ఇయర్ విద్యార్థులు123 మంది హాజరు కాగా 70 మంది విద్యార్థులు ఉత్తీర్ణులుగా 57 . ఉన్నారు.ఫస్ట్ ఇయర్ 127 మంది విద్యార్థులు హాజరు కాగా 57 మంది ఉత్తీర్ణులై 45 సాధించారు. ఒకేషనల్ విద్య నందు సెకండ్ ఇయర్ విద్యార్థులు 134 మంది హాజరు కాగా 86 మంది ఉత్తీర్ణులై 64 సాధించారు. ఫస్ట్ ఇయర్ నందు144 మంది హాజరు కాగా 72 మంది ఉత్తీర్ణులై 50 ఉన్నారు. పెనుగొండ పట్టణం ఫలితాలలోను ఇక అత్యధిక మార్కులలోను ప్రథమ స్థానంలో ఉన్నారని కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్ తెలియజేశారు జనరల్ ద్వితీయ సంవత్సరం బైపీసీ గ్రూపు నందు జి. హేమంత్ కుమార్ 1000 మార్కులకు గాను 959 మార్కులు సాధించి ప్రథమ స్థానం లోనూ, ఎంపీసీ గ్రూపుకు చెందిన బి పవన్ కుమార్ 954 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలోనూ, ప్రథమ సంవత్సరం నందు ఎస్ ముస్కాన్ సిఇసి గ్రూపు నందు 500 మార్కులకు గాను 483 సాధించి ప్రథమ స్థానంలోనూ, ఎస్. రిహానా ఎంపీసీ గ్రూపు నందు 470 కి గాను 453 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలోనూ, ఫస్ట్ ఇయర్ బై.పి.సి లో 455 మార్కులకు గా ను ఎస్ ఆహియా అంబర్ 430 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ గ్రూప్ కు సంబంధించి సి ఎస్ ఈ గ్రూప్ కు చెందిన ఎం. దివ్యశ్రీ 1000 మార్కులకు గాను 971 మార్కులు సాధించి ప్రథమ స్థానంలోనూ, సి. మహేష్ (ఎం.ఎల్ టీ) 968 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలోనూ అలాగే ఒకేషనల్ నందు ప్రథమ సంవత్సరంలో జె. హరిచరణ్ ఏ అండ్ టి 500 కు 487 మార్కులు సాధించి ప్రథమ స్థానంలోనూ, ఎస్ వహీద్ ఎం ఎల్ టి 476 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో ఉన్నారని కళాశాల ప్రిన్సిపాల్ కె. సుదర్శన్ తెలియజేశారు.

# తెదేపా అభిమాని అంత్యక్రియలకు ఆర్థిక సహాయం..

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న తెదేపా నాయకులు

ధర్మవరం మండలం మల్కాపురం గ్రామానికి చెందిన తెదేపా అభిమాని మొండి ఎల్లప్ప గత కొంత కాలంగా అనారోగ్యముతో బాధప డుతూ బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ మృతుని కుటుంబాన్ని ఫోన్ ద్వారా పరామర్శించారు. అనంతరం ఆయన ఆదేశాల మేరకు అంత్యక్రియల కోసం తెదేపా నాయకు లు రూ" పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చిట్ర అశోక్ బిల్లే ఈశ్వరయ్య బిల్లే రామ్మోహన్ మిడతలు శ్రీకాంత్ సాకే చెన్నకేశవులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# బిజెపి నాయకులకు ఘన సన్మానం



శిక్షణ తరగతుల్లో పాల్గొన్న బిజెపి నాయకులు

అగళి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ శిక్షణ తరగతులకు అగళి మండలం నుంచి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు, బూత్ కమిటీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ప్రధాన కార్యదర్శి స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు వీర చిక్కప్ప స్వగృహంలో సదరు నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అగళి మండల బిజెపి సీనియర్ నాయకులు ఉమేష్, సుధాకర్, గుడిబండ మండల అధ్యక్షులు ఉమేష్, మడకశిర రూరల్ మండల అధ్యక్షులు రామ్‌దాస్, మడకశిర పట్టణ అధ్యక్షులు జయరామ్‌గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాప్రధాన కార్యదర్శి అమర్ మాట్లాడుతూ.. శిక్షణ తరగతుల కోసం పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు విక్టోరియా రాణి పాల్గొన్నారు.

# ఇంటర్ సెకండియర్ ఫలితాలులో 72 శాతం ఉత్తీర్ణత..

ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో 61శాతం ఉత్తీర్ణత

ద్వితీయ ఇంటర్‌లో చాందిని (బైపీసీ )జిల్లా టాపర్ 991 మార్కులు

ప్రథమ ఇంటర్ ( సిఇసి) లో టాపర్ ఎం జయశ్రీ 494

కొత్తచెరువు ఏప్రిల్ 15 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లాలో గతంలో కన్నా ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని డి ఐ ఈ ఒ చెన్నకేశవ ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు బుధవారం విడుదల చేశారు ఈ ఫలితాల్లో రాష్ట్రంలో కృష్ణా డిస్ట్రిక్ట్ ప్రథమ స్థానంలోనూ ,అన్నమయ్య డిస్టిక్ చివరి స్థానంలో నిలిచాయి శ్రీ సత్యసాయి జిల్లా 20 స్థానంలో నిలిచి 70 శాతము ఉత్తీర్ణత నమోదయింది అలాగే సెకండ్ ఇయర్ ఫలితాల్లో సత్యసాయి జిల్లా 22వ స్థానంలో నిలిచి 74 శాతము నమోదయిందనీ డిఐఈ ఓ చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు ఇంటర్ ఫలితాల్లో సత్యసాయి జిల్లాలో హిందూపురం గర్ల్స్ కాలేజ్ ఫస్ట్ సిఇసి లో ఎం జయశ్రీ 500 కి 494 మార్కులతో జిల్లా టాపర్ నిలిచింది అలాగే కదిరి కాలేజికి చెందిన ఫస్ట్ బైపిసి విద్యార్థి బి నహీద్ 455 కి 442 మార్కులు సాధించారు గవర్నమెంట్ అమరాపురం కాలేజీ విద్యార్థి హెచ్ఈసి గ్రూప్ లో షణ్ముఖి 500 కి 480 మార్కులు సాధించారు నల్లమా డ కాలేజ్ విద్యార్థి వై సాయి సుధా ఎంపీసీ 470కి 433 మార్కులు సాధించారు అలాగే సెకండ్ ఇయర్ లో ఎస్ చాందిని బైపిసి1000 కి 991 మార్కులు సాధించి జిల్లా టాపర్గా నిలిచారు ఎస్ బావని (ధర్మవరం) సెకండ్ ఎంపీసీ 1000 కి 986 , పీజీ శ్రీ సంగీత తలుపుల సెకండ్ సీఈసీ 1000 కి 953 మార్కులు సాధించారు ఒకేషనల్ లో మడకశిర కాలేజ్ విద్యార్థి మహమీద్ అనస్ ఫస్ట్ ఈ ఈ టి లో 500 కి 490 మార్కులు సాధించారు అలాగే సెకండ్ ఒకేషనల్ విద్యార్థి హెచ్ ఎస్ హౌస్ బాను సెకండ్ ఈ ఈ టి లో 1000 కి 976 మార్కుల సాధించారు జిల్లా వ్యాప్తంగా సెకండ్ ఇయర్ జనరల్ విద్యార్థులలో 10288 మంది విద్యార్థులకు గాను 7378 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు అనగా 72 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫస్ట్ ఇయర్ జనరల్ విద్యార్థులలో 10395 మంది విద్యార్థులకు గాను 6969 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు అనగా 67 ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ విద్యార్థులలో సెకండ్ ఇయర్ విద్యార్థులలో 1275 విద్యార్థులకు గాను 774 మంది విద్యార్థులు తీర్ణులయ్యారు అనగా 61 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులలో 1342మంది విద్యార్థులకు గాను 626 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు అనగా 47 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఫెయిల్ అయిన మరియు ఇంప్రూవ్ మెంట్ వ్రాయాలనుకునే విద్యార్థులు ఏప్రిల్ 20 తేదీ నుండి ఏప్రిల్ 27 వ తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించ వలెను. రీ వెరిఫికేషన్ లేదా రీ కౌంటింగ్ అప్లయ్ చేయాలి అనుకొనే విద్యార్థులు కూడా పై తేదీ లలోనే ఫీజు చెల్లించ వలెను. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే నెల 21.నుండి జూన్ 4వ తేదీ. వరకు ఉదయం ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు, మధ్యాహ్నం సెకండ్ ఇయర్ విద్యార్థులకు జరుగును. ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష జూన్ 5 వ తేదీ.తేదీన మరియు ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష జూన్ 6 తేదీ లలో జరుగును.ప్రాక్టికల్ పరీక్షలు ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 7 నుండి 11 వరకు కొత్త చెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు జరుగును.

# ఏకగ్రీవంగా ఎంపికైన గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం

రామగిరి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



ఎంపికైన గొర్రెల సంఘం నాయకులు

మండలంలోని వెంకటాపురంలో కొనకొండ్ల ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఎన్నికల అధికారిగా పశువైద్యాధికారి మౌళాలి హాజరై సభ్యులందరిని హాజరుపరిచి సహకార సంఘం పాలక వర్గానికి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో సంఘం అధ్యక్షులుగా కె.ఆదినారాయణ, ఉపాధ్యక్షులుగా మురళీ, డైరెక్టర్లుగా నరేంద్ర, ముత్యాలు, రామాంజినేయులు, శ్రీనివాసులు, శ్రీధర్లు ఎంపికయ్యారు. వీరందరిని గ్రామంలోని గొర్రెల పెంపకం ద్వారా సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సహకారంతో తాము సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నామని, వారి సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేసుకుని ఆర్తికంగా ఎదిగేలా చేసుకుంటామన్నారు.

# సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ద్వితీయ ఇంటర్ ఫలితాల్లో 50 ఉత్తీర్ణత..

కొత్తచెరువు ఏప్రిల్ 15 ప్రభాతవార్త.



వై మధు సెకండ్ ఎంపీసీ 962/1000



జి సాహితీ రెడ్డి సెకండ్ ఎంపీసీ 950/1000

కొత్తచెరువు శ్రీ సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియట్ ఫలితాలు ఆశాజనకంగా వెలువడ్డాయని ప్రిన్సిపల్ జ్యోతిర్లత తెలిపారు ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూప్ లో వై మధు 1000 కి 962 మార్కులు సాధించి కాలేజ్ టాపర్ గా నిలిచారు అలాగే జి సాహితీ రెడ్డి సెకండ్ ఎంపీసీ 1000 కి 950, ఎంపీసీ వి వాగ్దేవి 1000 కి 930 మార్కులు సాధించారు ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఫస్ట్ ఎంపీసీ లో సి భవ్య శ్రీ 470 కి 442 మార్కులు, అలాగే కె రిజ్వానా బాను ఎంపీసీ470కి 440 మార్కులు, జె . సఫియా భాను 470 కి439 మార్కులు సాధించారు కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం లో 145 మంది విద్యార్థులతో 72 మంది ఉత్తీర్ణత సాధించి 50 శాతం ఉత్తీర్ణత నమోదు అయినది. అలాగే ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో 115 మంది విద్యార్థులకు గాను 51 మంది ఉత్తీర్ణత సాధించే 44 శాతం ఉత్తీర్రత నమోదయింది అలాగే ఒకేషనల్ లో ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 53 మందికి గాను 27 మంది ఉత్తీర్ణత సాధించారు ఉత్తీర్ణత శాతం 51 నమోదైనది అలాగే ప్రథమ సంవత్సరం ఒకేషనల్ ఫలితాల్లో 50 మంది విద్యార్థులకు 14 మంది ఉత్తీర్ణత సాధించగా 28 ఉత్తీర్ణత నమోదైనది ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.

# సామకోటి ఆదినారాయణకి సత్కారం..

కొత్తచెరువు ఏప్రిల్ 15 ప్రభాతవార్త.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీలను బుధవారం నియమించింది వాటిలో సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకులు సామకోటి ఆదినారాయణ కి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కొత్తచెరువులో తెదేపా నాయకులు ఆయనకు పూలమాలలు వేసి దుశ్యాలవాలు తో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వ్యక్తులకు సముచిత స్థానం కల్పిస్తుంది మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఎంపీ పార్థసారథి మంత్రి సవితమ్మ ప్రత్యేక చొరవతో పార్టీలో పని చేసినందుకు నన్ను గుర్తించి రాష్ట్రస్థాయి లో అముచిత స్థానం కల్పించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి మంత్రి లోకేష్ బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ వలిపి శ్రీనివాసులు టైలర్ కొండప్ప మహిళ నాయకురాలు భాగ్య బోయ సురేష్ యూసఫ్ గార చలపతి తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్‌గా నారా లోకేష్ నియమకంపై సంబరాలు

-పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచుకున్న టీడీపీ శ్రేణులు



ఉరవకొండలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకొంటున్న టీడీపీ శ్రేణులు

ఉరవకొండ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్‌గా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నియమితులవ్వడంపై ఉరవకొండలో తెలుగుదేశం నాయకులు బుధవారం సాయంత్రం సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాడు యువగళం పాదయాత్ర మొదలు నేడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో నారా లోకేష్ కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. 44 సంవత్సరాల టీడీపీ పార్టీకు జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఆయన సమర్థవంతంగా సేవలు అందించి పార్టీ, కార్యకర్తల సంక్షేమానికి విశేష కృషి చేస్తారని పేరొ క్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మెన్ ఎన్.విజయభాస్కర్, పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద, పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, పార్టీ పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, మండల కార్యదర్శి మోపిడి గోవిందు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీకే పార్థసారథి కు పదవి రావడం పై హర్షం ఎంపీ వర్గీయులు



ఎన్టీఆర్ సర్కిల్లో సంబరాలు చేసుకున్న బీకే పార్థసారథి అభిమానులు

సోమందేపల్లి ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి వర్గీయులు బాణసంచారాలు పేల్చి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు ,తెదేపా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులను నియమించారు సీఎం చంద్రబాబు, ఇందులో భాగంగా తెదేపా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్, తెదేపా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు గా నందమూరి బాలకృష్ణ, తెదేపా పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గా హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి ఎన్నికయ్యారు అని , ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం ఎన్టీఆర్ సర్కిల్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, బాణా సంచా పేల్చి, స్వీట్లు తినిపించుకుని సంబరాలు చేసుకున్నారు , ఈ కార్యక్రమంలో బోర్ వెల్ గోపాల్, టీడీ బాబా, అశ్వర్థ,మాగే చెరువు రామాంజనేయులు,జెసిబి మారుతి,రామచంద్ర, లక్ష్మన్న, మైలార్ యాదవ్, కదిరప్ప, రామాంజినేయులు, రామచంద్ర, ఓబులేష్ యాదవ్, కాచర్ల నరేష్, శనివారంయ్య, తిప్పన్న పాల్గొన్నారు..

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటిన కస్తూర్బా విద్యార్థినీలు



ఎం.తనూజ , కె.ప్రవల్లిక , కె.శారధ, బి.దీపిక , ఎన్.బి.దివ్య

చెన్నేకొత్తపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ ఫలితాల్లో చెన్నేకొత్తపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినీలు ఉత్తమ మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ సువర్ణ బుధవారం మీడియాకు తెలిపారు. మండల కేంద్రంలోని, చెన్నేకొత్తపల్లి, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినీలు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం, తనుజా 1000 మార్కులకు గాను 934, ప్రవలిక 896, మార్కులు నందిని 894 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో శారద, 470 మార్కులకు గాను 463 మార్కులు సాధించి మంచి ప్రతిభను చూపించింది. అలాగే దీపిక 447, దివ్య 410 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ తెలియజేశారు. ద్వితీయ సంవత్సరంలో మొత్తం 67.7శాతం మొదటి సంవత్సరం 67.7మంది విద్యార్థినీలు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సువర్ణ, సిబ్బంది విద్యార్థినీలను అభినందిస్తూ వారి భవిష్యత్తు మరింత ఉన్నత చదువుల చదవాలని వారు ఆకాంక్షించారు.

# గ్రామ సచివాలయాల్లో నూతన ఓటర్ల జాబితా, తప్పులు సరి చేసుకోండి

## ఎంపీడీవో వెంకట రంగారావు

తాడిమర్రి ఏప్రిల్ 15 (ప్రభాతవార్త)



ఎంపీడీవో వెంకటరంగారావు

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో నూతన ఓటరు జాబితా సిద్ధంగా ఉందని కావున ప్రతి ఒక్కరూ పంచాయితీ కార్యాలయంలో గాని, సచివాలయంలో గాని జాబితాను పరిశీలించుకోవచ్చని తెలిపారు. అందులో ఏవైనా తప్పులు ఉన్నచో వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఎంపీడీవో వెంకట రంగారావు, డిప్యూటీ ఎంపీడీవో విజయ శేఖర్ నాయుడు సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలములోని అన్ని గ్రామ పంచాయతీల కు నూతనఓటరు జాబితాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 06022026 వ తేదీ వరకు ఓటునమోదు చేసుకున్న వారందరికీ జాబితాలో పేర్లు చేర్చడం జరిగిందని అందులో ఏవైనా తప్పులు ఉన్నచో గ్రామపంచాయతీ కార్యదర్శులకు తెలియజేయాలని వారు వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తారని అన్నారు.

# ఇంటర్ పరీక్ష ఫలితాలలో విద్యార్థినిల హవా

వజ్రకరూరు ఏప్రిల్ 15 ప్రభాతవార్త

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో విద్యార్థినీల కొనసాగింది. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, మండలంలోని కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థినిలు అత్యధిక మార్కులు సాధించిచారు. ఆదర్శ పాఠశాలల్లోని మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపిసి, సిఇసి గ్రూపులలో 31 మంది పరీక్షలు హాజరవ్వగా వారిలో 19 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపిసి, సిఈసి గ్రూపులలో 42 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 24 మంది పాఠశాల ప్రిన్సిపల్ గంగాధర్ తెలిపారు. కేజీబీవీ పాఠశాలలో ఫస్ట్ ఇయర్ సిఈసి గ్రూపులో 37 మంది పరీక్షలు హాజరవుగా 28 మంది ద్వితీయ సంవత్సరం సిఈసి గ్రూప్ లో32 మంది పరీక్షలు హాజరవ్వగా 20 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణులు అయినట్లు ప్రిన్సిపల్ ధనలక్ష్మి తెలిపారు.

